ఘంటారావమ్

దినపత్రిక

అన్యాయంపై అక్షర సమరం

సంపుటి : 16

సంచిక : 300

పేజీలు : 4

ధర : రూ.3.00

కరీంనగర్ శనివారం 28 మార్చి 2026 ■ www.gantaravam.com

ఏప్రిల్ 1 నుంచి పాన్ కార్డ్ కొత్త నిబంధనలు

ఘంటారావమ్ డెస్క్:

దేశవ్యాప్తంగా పాన్ కార్డ్ జారీ విధానంలో కీలక మార్పులు అమలులోకి రానున్నాయి. ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువత, విద్యార్థులు మరియు కొత్తగా పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేయదలచిన వారు ఈ విషయాన్ని తప్పనిసరిగా తెలుసుకోవాలి. కేవలం మూడు రోజుల గడువు మాత్రమే మిగిలి ఉండటంతో, సంబంధిత అధికారులు వెంటనే అప్లై చేయాలని సూచిస్తున్నారు.

ఏప్రిల్ 1, 2026 నుండి పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసే వారికి కొత్త నిబంధనలు వర్తించనున్నాయి. ఈ కొత్త విధానంలో, అభ్యర్థులు తప్పనిసరిగా బర్త్ సర్టిఫికెట్, ఇతర గుర్తింపు పత్రాలు అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అలాగే, పత్రాల పరిశీలన (వెరిఫికేషన్) పూర్తయ్యే వరకు కొంత సమయం వేచి చూడాల్సి ఉంటుంది. దీంతో పాన్ కార్డ్ జారీ ప్రక్రియ కొంత ఆలస్యమయ్యే

మిగతా 4వ పేజీలో..

గవ్వలేస్తారా? అంజనమేస్తారా?

- జ్యోతిష్యులు పరి'జ్ఞానం' ప్రజల కోసమే కదా!
- శివసత్తుల భగవద్భాష్యం సమాజ హితమే కదా!
- బ్రహ్మంగారి కాలజ్ఞానం'లో యుద్ధం ముగింపు లేదా?
- శని ఎవరి పక్షాన ఉన్నాడో పంచాంగం పరించదా?
- శుక్ర మహాదశ ఏ దేశానికున్నదో జాతకం చెప్పలేదా?
- బుక్కులు తిరగేసి యుద్ధానికి బ్రేక్ పడే వివరణ చెప్పలేరా?
- పరాభవ సంవత్సరంలో పరాభవం ఎవరిదో అంచనాల్లేవా?

యుద్ధం ఆగేదెప్పుడో చెప్పేవారే లేరా?

> "రాజ్యాల స్థితిగతులు, మానవ జీవన విధానాలను అంచనా వేయడంలో మన శాస్త్రాలు ముందు వరుసలో నిలుస్తాయనేది జగమెరిగిన సత్యం. ఇందులో భారతీయ వేదాలు, జాతక శాస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది."

ఘంటారావమ్ డెస్క్

యుద్ధం వల్ల జరిగే నష్టం ఏపాటిదో ద్వాపరయుగం నాటి కురుక్షేత్ర సమరం పరిశీలిస్తే స్పష్టమవుతుంది. కౌరవులు, పాండవుల మధ్య సాగిన ఈ యుద్ధంలో ఇరుపక్షాలు తీవ్రంగా ఆస్తి, ప్రాణ నష్టం చవిచూశాయని పురాణాలు పేర్కొంటున్నాయి. ఇది కేవలం పురాణాలకే కాదు.. కలియుగంలోనూ యుద్ధంతో ఒనగూరే ప్రమాద హెచ్చరికలు అందరికీ తెలిసిందే. ఇప్పటికే జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలతో జరిగిన పరిణామాలు ప్రపంచానికి విదితమే. ఇప్పటికే రెండో ప్రపంచ యుద్ధం నాటి నష్టపు ఆనవాళ్లు.. జపాన్ ప్రాంతంలో హిరోషిమా, నాగసాకి ప్రదేశాల్లో కనిపిస్తూనే ఉన్నాయి. అయినా.. కొన్ని రాజ్యాధినేతలు యుద్ధానికి కాలు దువ్వడం ప్రజానీకంలో ఆందోళనలు రేకెత్తిస్తోంది. జరిగే యుద్ధాలు ఒకటీ, రెండు దేశాలకే పరిమితం కాకుండా వాటి ప్రభావం ఇతర రాజ్యాలపై పడుతున్నదన్న విషయం గుర్తెరిగినా ఆదిపత్యం కోసమో, మరో కారణమో గానీ, యుద్ధ వాతావరణం భయానక పరిస్థితులను కళ్లకు కడుతున్నాయి. అయితే, 'శాస్త్ర' సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్న సృష్టికి ప్రతిసృష్టిని గావిస్తున్న మానవులు.. తమ సమాజ నాశనం యుద్ధాలతో కొని తెచ్చుకోవడం మానవ పరిపక్వతను ప్రశ్నిస్తోంది. వాతావరణ మార్పులను పసిగట్టే పరిహారం కనుక్కోగలిగిన శక్తి కలిగిన శక్తులు.. ఇలాంటి యుద్ధ విపత్తులను ఊహించడంలో మాత్రం వెనుకంజలోనే ఉన్నాయి. ఆ రెండు యుగాల్లో కుటుంబ నేపథ్యమే కారణం'!

రామరావణ యుద్ధం, కురుక్షేత్ర సమరం రెండు వేర్వేరు యుగాల్లో జరిగినా.. వాటి వెనుక కుటుంబ నేపథ్యమే కారణంగా నిలుస్తోంది. శ్రీరాముడి అర్ధాంగి సీతాదేవిని

మిగతా 4వ పేజీలో..

నమస్తే అన్న విశ్లేషణాత్మకం ఘంటారావమ్ ప్రత్యేకం

జన గణన పటిష్టంగా చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ కలెక్టరేట్, ఘంటారావమ్ :

మే నెలలో ప్రారంభం కానున్న జన గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఫీల్డ్ స్థాయిలో శిక్షణ పొందిన ట్రైనర్లు కీలక పాత్ర పోషించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో జనగణన ఫీల్డ్ ట్రైనర్లకు నిర్వహించిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ట్రైనర్లకు జనగణన నిర్వహణలో పాటించాల్సిన విధానాలు, డేటా సేకరణలో ఖచ్చితత్వం, సమగ్రతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.. ఫీల్డ్ ట్రైనర్లు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలపై పూర్తి పట్టు సాధించి, తమ పరిధిలోని మండలాలు, వార్డుల్లో పనిచేసే ఎన్యుమరేటర్లకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, సరైన సమాచారాన్ని సేకరించడం ద్వారా జనగణనను విజయవంతం చేయాలని అన్నారు. జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ ప్రణాళికలకు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రామాణిక ఆధారంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అందువల్ల ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ట్రైనర్లను కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, స్టాటిస్టికల్ ఆఫీసర్ సతీష్, మాస్టర్ ట్రైనర్లు రామ్ దయాకర్ రెడ్డి, రమేష్, ఇతర అధికారులు ఆయా మండలాలకు, గ్రేటర్ వరంగల్ పరిధికి కేటాయించిన జనగణన ఫీల్డ్ ట్రైనర్లు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏదైనా సాధ్యమే..!

- నాలా కన్వర్షన్, కుడా అనుమతులు లేకున్నా రిజిస్ట్రేషన్లు
- ఎకరాల్లో ఉన్న భూమికి ప్లాట్లల్లో రిజిస్ట్రేషన్..!?
- ఒకే ఇంటి నెంబర్‌తో ఎకరాల్లో ఉన్న భూమిని ప్లాట్లుగా మార్చిన ఘనులు
- సుమారు 30 గుంటల భూమికి నాలా కన్వర్షన్ లేకుండానే రిజిస్ట్రేషన్లు!?

(బీ.కే) ప్రత్యేక ప్రతినిధి, ఘంటారావమ్ :

వరంగల్ జిల్లా నగర శివారు పరిధిలో ఎకరాల్లో ఉన్న భూములకు, నాలా కన్వర్షన్ లేకున్నా, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ (కుడా) అనుమతులు లేకున్నా.. దర్జాగా ప్లాట్ల రూపంలోకి మార్చుకొని కొందరు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని సమాచారం. నిబంధనల ప్రకారం.. గుంటలల్లో, ఎకరాల్లో ఉన్న భూములు, వ్యవసాయ భూములు ప్లాట్లుగా మారాలన్నా, రిజిస్ట్రేషన్ కావాలన్నా నాలా కన్వర్షన్ తప్పనిసరి. కానీ.. ఇవేమి లేకున్నా.. కొందరు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తమ పలుకుబడిని.. పెట్టుబడిగా పెట్టి, నిబంధనలను తుంగలో తొక్కి దొడ్డిదారిలో రిజిస్ట్రేన్ల పర్వం సాగించారని కొందరు గుసగుసలాడుతున్నారు. డాక్యుమెంట్ రైటర్ల నుంచి.. రిజిస్ట్రేషన్ తంతు వరకు.. కాసులే ధ్యేయంగా రిజిస్ట్రేషన్లు జరిగాయన్న ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. నాలా

మిగతా 4వ పేజీలో..

ఘంటారావమ్
దినపత్రిక
ఆగాయంపై అక్షర సమరం

జనరల్
General
శనివారం
28 మార్చి, 2026
www.gantaravam.com

నా శ్వాస ఉన్నంతవరకు వరికోల్‌కు సేవ చేస్తా..

- సొంత నిధులతో రైతులకు కోల్ స్టోరేజ్ నిర్మిస్తా
- ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ పోచంపల్లి స్పష్టం

నడికూడ, ఘంటారావమ్:

హనుమకొండ జిల్లా నడికూడ మండలం వరికోల్ గ్రామాబివృద్ధి ప్రదాత రాష్ట్రంలోనే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన పని,గుణవంతుడు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ,నూతన ఫంక్షన్ హాల్,శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం గ్రామంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,ఫర్టిలైజర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్రావు పాల్గొని చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరించారు.అన్నప్రసాద వితరణ చేశారు.నూతన ఫంక్షన్ హాల్ ను ఆవిష్కరించి శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వరికోల్ గ్రామ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడుతూ మీ కష్టసుఖాలలో నేనుంటా,మీకు అండగా నిలబడతా,నా శ్వాస ఉన్నంతవరకు మీ ఇంటి బిడ్డగా వరికోల్ కు సేవా అందిస్తా,పిఎస్ఆర్ నిధులతో పులిగిల్ల-వరికోల్ మధ్య రైతుల కోసం కోల్ స్టోరేజ్ నిర్మిస్తా,ఈ ఫంక్షన్ హాల్ గ్రామ ప్రజలకు ఉచితంగా అందిస్తున్నానని ఈ ఫంక్షన్ హాల్ మన అందరిదని ప్రజలకు పిఎస్ఆర్ కానుక ఉంటుందని తెలియజేశారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి మా గ్రామంలో పుట్టడం మాకు సంతోషంగా ఉందంటూ,గ్రామ ప్రజలు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార్ స్వామి మండల మాజీ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి గ్రామ ఉపసర్పంచ్ భుజంగరావు,వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు నందికొండ జైపాల్ రెడ్డి,గణపతి రెడ్డి,బండి శంకర్,శీలం దేవేందర్, శివాజీ,రాజు,నగేష్, పోచంపల్లి రఘుపతి,గుడికందుల శివ, రామంచ రాజేందర్, ఆరె సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షలపై అవగాహన

నర్సంపేట, ఘంటారావమ్:

పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో రాబోయే ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు శాఖలో ఉపాధి అవకాశాలు, ఎంపిక విధానం, పరీక్షా విధానం,శారీరక ప్రమాణాలు, సన్నద్ధతపై సమగ్ర సమాచారం అందించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్ష ఉపన్యాసంలో విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల ఉంటే ప్రభుత్వ ఉద్యోగం సాధ్యం అవుతుందని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. తృతీయ సంవత్సర విద్యార్థులు ఉద్యోగ అర్హతలను బట్టి ప్రణాళికలను రూపొందించి ముందుకు సాగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నర్సంపేటసిఐ ఎం.శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాలు కేవలం ఉపాధి అవకాశాలు మాత్రమే కాకుండా సమాజ సేవకు వేదికలని పేర్కొన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించడానికి అవసరమైన సిలబస్ అవగాహన, శారీరక దృఢత్వం, మానసిక సిద్ధత ఎంతో అవసరమని తన జీవిత విశేషాలను తెలుపుతూ 19 సంవత్సరాల వయస్సులో ఉద్యోగ అర్హత సాధించి ఉద్యోగంలో ఉన్నప్పటికీని ఉన్నత ఉద్యోగాల కోసం తను పడిన తపనను విద్యార్థులను తెలుపుతూ ఉత్తేజపరిచారు.ఎస్ఐ అరుణ్ కుమార్ తన ప్రసంగంలో, పోలీసు నియామక ప్రక్రియలో విద్యార్థులు ఎలాంటి దశలను ఎదుర్కొంటారో, వాటిని ఎలా అధిగమించాలో, ముఖ్యంగా రాత పరీక్ష, ఫిజికల్ టెస్టులు, ఇంటర్వ్యూ వంటి అంశాలపై వివరంగా చర్చించారు.నిరంతర సాధనతో పాటు సరైన మార్గదర్శకత్వం ఉంటే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ఆయన సూచించారు. ఇటీవలే పోలీసు శాఖలో ఎంపికైన మానస తన విజయానుభవాలను విద్యార్థులతో పంచుకుంటూ, తాను ఎలా ప్రిపరేషన్ ప్రారంభించిందో, రోజువారీ చదువు అలవాట్లు, శారీరక శిక్షణ సాధన, మాక్ టెస్టుల ప్రాముఖ్యత, ఆత్మవిశ్వాసం పాత్ర వంటి అంశాలను వివరించారు. సాధారణ కుటుంబ నేపథ్యం ఉన్న వారికీ సరైన కృషి ఉంటే ప్రభుత్వ ఉద్యోగంసాధ్యమేనని ఆమె విద్యార్థులకు ఉత్సాహాన్నిచ్చారు. కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్‌కన్వీనర్ డా. ఎమ్.సోమయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ కెరీర్‌పై స్పష్టమైన దృష్టి పెట్టి, పోటీ పరీక్షలపై ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ సెల్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని ఉపాధి, పోటీ పరీక్షల మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని, పోలీసు ఉద్యోగాలతో పాటు ట్రాఫిక్ నిబంధనల గురించి వివరంగా తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన సందేహాలకు సమాదానాలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.బి.సత్యనారాయణ అధ్యాపకులు కే.సత్యనారాయణ,ఎం. ఎంకే. రహీ ముద్దిమ్, కమలాకర్, రాజీరు,భద్రు,రజిత, రమేశ్, రుద్రాణి, గాయత్రి, మాధవి, గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో భక్తుల రద్దీ

ఘంటారావమ్ డెస్క్:

కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలకు భక్తులరద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 30 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. శుక్రవారం 67,526 మంది దర్శించుకోగా 25,780 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తు కానుకల వల్ల శ్రీవారి హుండీకి రూ. 3.45 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. ఇక గుంటూరుకు చెందిన డాక్టర్ బాలాజీ గుంటుపల్లి అనే భక్తుడు టీటీడీ శ్రీవేంకటే శ్వర అన్నప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.10,00,116 విరాళంగా అందించారు. తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

మొలంగుర్‌లో పురావస్తు శాఖ అధికారుల పర్యటన

గుప్త నిధుల తవ్వకాలపై పరిశీలన

శంకరపట్నం, ఘంటారావమ్ :

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో పురావస్తు శాఖ అధికారులు పర్యటించారు. ఇటీవల ఈ గ్రామంలో గల కాకతీయుల కాలంనాటి నిర్మాణాల ప్రాంతాల్లో గుప్తనిధుల తవ్వకాలు జరిగినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. వీటిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో పురావస్తు శాఖ జిల్లా సహాయ సంచాలకులు రవితేజ గ్రామాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది.తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన వెంట ఎస్సై శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పూదరి రాజు, గ్రామ పోలీసు అధికారి శ్రీధర్‌రెడ్డి ఉన్నట్లు పేర్కొన్నారు. సర్పంచ్‌ను పలు వివరాలు అడిగినట్లు చెబుతున్నారు. అధికారుల పరిశీలనతో గ్రామస్తులు కాస్త ఊపిరి పీల్చుకున్నట్లు తెలుస్తోంది.

పశువుల పెంపకంతో ఆర్థిక లబ్ధి

సర్పంచ్ రమా శ్రీనివాస్

శంకరపట్నం, ఘంటారావమ్:

పశువుల పెంపకంతో పాడి రైతులు దినం ఆర్థిక ఆదాయం పొందవచ్చునని గ్రామ సర్పంచ్ నూనె రమా శ్రీనివాస్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో మొలంగూర్ గ్రామ పశు వైద్య అధికారి వి మాధవరావు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ రమా శ్రీనివాస్ హాజరై ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు వ్యవసాయంతో పాటు పశువుల పెంపకం చేపడితే పాడి పశువులతో దిన దినం ఆదాయం పెంపొందుతుందని ప్రతి రైతు పశువుల పెంపకం కోసం తమ వంతు కృషి చేసి కుటుంబా ఆర్థిక పరిస్థితిని పెంచుకోవాలని సూచించారు. 388 పశువులకు గాలికుంటు టీకాలను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి వి మాధవరావు, సిబ్బంది అమీర్ ఖాన్, అజహార్ గోపాలమిత్రులు మొండయ్య కుమారస్వామి శ్రీనివాస్ పాడి రైతులు , పశువుల పెంపకం దారులు,తదితరులు ఉన్నారు.

తాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు

వెల్లడించిన సర్పంచ్ రేణుక

ధర్మసాగర్, ఘంటారావమ్ :

గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నట్టు ముప్పారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న చేతిపంపులను తక్షణమే మరమత్తులు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. శనివారం పంచాయతీ పాలకమండలి సమావేశం సర్పంచ్ రేణుక అధ్యక్షతన సందర్భంగా గ్రామ అభివృద్ధిలో భాగంగా పంచాయతీ పాలకవర్గం పలు కీలక తీర్మానాలు చేసి ఆమోదించింది. గ్రామంలో గ్రామ పంచాయతీ పక్షాన ఒక స్మశానవాటికను అభివృద్ధి చేయాలని గ్రామపంచాయతీ తీర్మానించింది. అలాగే గ్రామంలో డ్రైనేజీలపై రాంపులను పైకప్పులను వేయాలని, కోతులు, కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ప్రధానంగా వేసవిలో గ్రామంలో 14 బోర్లు ఉండగా 8 చేతి పంపులు మాత్రమే పనిచేస్తున్న నేపథ్యంలో మిగిలిన 5 చేతిపంపులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు చేయించాలని పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, మండల పంచాయతీ అధికారి అబ్జల్, గ్రామ కార్యదర్శి ఆకార సురేష్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

సర్పంచ్ రేణుక శంకర్,సూపర్వైజర్ శ్రీదేవి

నడికూడ, ఘంటారావమ్:

నడికూడ మండలం చర్లపల్లిలో సర్పంచ్ బండి రేణుక శంకర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా చర్లపల్లి 1,2, అంగన్వాడీ కేంద్రలలో పౌష్టికాహార వంటల పోటీలు తల్లులతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ రిఫైండ్ ఆయిల్ చక్కెర కలిగిన పదార్థాలు,ఉప్పు చాలా తక్కువగా తీసుకోవాలని పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం తీసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని పిల్లలకు ఇంట్లోతయారు చేసిన ఆహార పదార్థాలు మాత్రమే పెట్టాలని బిస్కెట్స్,చాక్లెట్స్,చిప్స్ లేస్ లాంటి ప్యాకెట్ ఫుడ్ పెట్టకూడదని తెలియజేశారు. ఏఎల్ఎంఎస్సి నూతన సంగా 11 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడాల శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడీ టీచర్స్ బీముడు లక్ష్మి,నందిపాటి సంధ్యారాణి,శీలం సరిత రాణి,మంజుల,ఆయామ్మలు,తల్లులు గర్భిణీలు,బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

ఆటపాటలతో విద్యా బోధన

దుగ్గొండి, ఘంటారావమ్ :

చిన్నపిల్లలకు చదువుపై ఆసక్తిని తెప్పించేలా అంగన్ వాడీ టీచర్లు ఆటపాటలతో నేర్పుతారని, చిన్నపిల్లలను అంగన్ వాడి సెంటర్ లకే పంపాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయరాణి అన్నారు. శనివారం మండలంలోని రేఖంపల్లి గ్రామంలో గల అంగన్ వాడి కేంద్రానికి సర్పంచ్ కొలుగూరి సుజాత ఈసీసీడే సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అంగన్ వాడి కేంద్రంలోని చిన్నపిల్లల చురుకు మనాన్ని, అంగన్ వాడీ టీచర్ ఆయాల పని విధానాన్ని సర్పంచ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ, ప్రతినెల అంగన్ వాడి సెంటర్లో ఈసీసీ డే నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు నెల రోజుల నుండి నేర్పించిన, నేర్చుకున్న ఆటపాటలు విద్యను తల్లిదండ్రులముందు ప్రదర్శింప చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. గ్రామంలోని చిన్నపిల్లలను అంగన్ డి సెంటర్ కి పంపించి, అంగన్ వాడి టీచర్ ఆయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్ వాడి సెంటర్ కు వచ్చే చిన్నపిల్లలకు అన్ని రకాల పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ కార్యదర్శి, ఏఎన్ఎం, ప్రైమరీ స్కూల్ టీచర్, పేరెంట్స్,పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే కోళ్ల షాపులు బంద్

మల్కాజిగిరి, ఘంటారావమ్ :

మల్కాజిగిరిలో చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పౌల్ట్రీ రంగంలో పెరుగుతున్న కార్పొరేట్ ప్రభావంపై వ్యాపారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.కోళ్ల ఉత్పత్తి నుంచి విక్రయాల వరకు కార్పొరేట్ సంస్థలు ఆధిపత్యం చెలాయిస్తూ చిన్న వ్యాపారులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయన్నారు. చికెన్ ధరలను అనియంత్రితంగా పెంచడం,తగ్గించడంవల్ల రిటైల్ వ్యాపారులు నష్టపోతున్నారని తెలిపారు. సరైన లాభం లేకుండా వ్యాపారం కొనసాగించడం కష్టంగామారిందని, కుటుంబాలను పోషించుకోవడంఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది చికెన్ షాపులు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను మూసివేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలు జిల్లాల నుంచి వచ్చిన చికెన్ వ్యాపారులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు.

3వసారీ తైబజార్ వేలం వాయిదా

పర్వతగిరి, ఘంటారావమ్:

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ అధ్యక్షతన తైబజార్ సంతను శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో 2026-27 సంవత్సరానికి బహిరంగ వేలం నిర్వహించగా .తై బజార్ వేలం లో సరియైన (అప్సెట్ ప్రైజ్)ప్రభుత్వ వేలం ధర రానందున నిరవధిక వాయిదా వేసినట్లు మండల పంచాయితీ అధికారి శేషంజన్ స్వామి తెలిపారు. తై బజార్ వేలం కు సంబంధించిన విషయమై గ్రామపంచాయతీ పాలకవర్గంలో చర్చించి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మరల వేలంపై నిర్ణయం వెల్లడిస్తామని సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ ప్రకటన చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొయినుద్దీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం

మల్కాజిగిరి, ఘంటారావమ్ :

మల్కాజిగిరి నియోజకవర్గం, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి పి.వి.ఎన్ కాలనీకి చెందిన డి.వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న విషయం తెలిసిన స్థానిక నాయకులు స్పందించారు.ఈ విషయాన్ని మాజీకార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 1,75,000 మంజూరు చేయించారు.ఈ సందర్భంగా శనివారం మాజీ కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్, వెంకటేష్ నివాసానికి వెళ్లి చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఆర్థిక సహాయం కుటుంబానికి కొంత ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, కిషోర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పాలిటెక్నిక్‌కు 70 ఏండ్లు!

- ఏడు దశాబ్దాలుగా సాంకేతిక విద్యాభివృద్ధికి నిర్విరామ సేవలు
- ఎందరో విద్యార్థులను ఉన్నతస్థాయిలో నిలబెట్టిన కళాశాల
- 1995కు ముందు ఒక షెడ్డులో పురుడు పోసుకున్న విద్యాసంస్థ
- నేడు పదెకరాల విస్తీర్ణంలో నగరం నడిబొడ్డున విద్యావ్యవస్థకే మకుటాయమానంగా నిలుస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ
- ప్రస్తుతం 1620 విద్యార్థులు, 150 బోధకులతో సాంకేతికత విద్యను విస్తరిస్తున్న కాలేజీ

బైరి ప్రభాకర్, ప్రిన్సిపాల్

ఇ.వి.శ్రీనివాసరావు

మేకల అక్షయ్‌కుమార్

వరంగల్, ఘంటారావమ్ :

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తన స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్లాటినం జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమైంది. సాంకేతికవిద్యలో విశిష్ట గుర్తింపు పొందిన ఈ విద్యాసంస్థ, చిన్న స్థాయిలో ప్రారంభమై నేడు మహావృక్షంగా అభివృద్ధి చెంది వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచింది.

ప్రారంభదశలో నగరంలోని అజంజాహి మిల్లులోని ఒక షెడ్డులో కేవలం 120 మంది విద్యార్థులతో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులతో తరగతులు ప్రారంభమయ్యాయి. అనంతరం వరంగల్‌లోని ఎన్ఐటీ (ఆర్ఈసీ) తరగతులు కూడా తొలినాళ్లలో ఇదే కళాశాలలో నిర్వహించబడటం విశేషం. ఈ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల్లో ఉన్నత స్థానాలను అధిరోహించారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులుగా ఎదిగి కళాశాలకు కీర్తి తీసుకువచ్చారు. బీహెచ్ఈఎల్, ఎచ్ఏఎల్, జెన్‌కో, ఎన్‌పీడీసీసీఎల్, ఎచ్‌సీఎల్, డీఆర్‌డీవో, ఇస్రో, ఐడీపీఎల్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 1995 జూలై 10న 10 ఎకరాల విస్తీర్ణంలో నూతన క్యాంపస్‌కు శంకుస్థాపన చేయబడింది.

ప్రస్తుతం కళాశాలలో 1620 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, 150 మంది అధ్యాపకులు, సిబ్బంది సేవలందిస్తున్నారు. 1995-96లో ఈసీఈ, కంప్యూటర్ కోర్సులు ప్రారంభించబడగా, తరువాత కేంద్ర ప్రభుత్వ సహకారంతో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు కూడా ప్రవేశపెట్టబడ్డాయి. ఒకప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఈ కళాశాలకు ప్రవేశానికి అత్యధిక డిమాండ్ ఉండేది. కళాశాల గ్రంథాలయంలో సుమారు 25 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఎంసెట్, పాలిసెట్, ఐసెట్, ఈసెట్ వంటి ప్రవేశ పరీక్షల కౌన్సిలింగ్ ప్రక్రియలు కూడా ఇక్కడే నిర్వహించబడుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాల ప్రకారం ఈ కళాశాలకు ఐఎస్‌వో గుర్తింపు లభించడం గర్వకారణం. 120 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ ప్రస్తుతం 1620 మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది. సుమారు 20 వేల మంది విద్యార్థులు ఇక్కడి నుంచి సాంకేతిక విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. ఈ నెల 29న కళాశాల ప్రాంగణంలో ప్లాటినం జూబ్లీ వేడుకలను నిర్వహించేందుకు పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఈ.వి. శ్రీనివాస్‌రావు నేతృత్వంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ మహాసమ్మేళనం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఈ సందర్భంగా పలువురు ప్రతిష్టాత్మక పూర్వ విద్యార్థులు పాల్గొననున్నారు. దొడ్డ ఆంజనేయులు (ఐఏఎస్), సంజయ్ ములుక (ఐఎఫ్ఎస్), చెన్నూరి రూపేష్ (ఐపీఎస్), ప్రేమ్ సాగర్ (ఐఎఫ్ఎస్) ధరిపెల్లి రమేష్ (డిప్యుటీ డీజిఎఫ్టి), విలాయత్ అలీ (డిప్యూటీ కలెక్టర్), నాగుర్ల వెంకటేశ్వర్లు, మండల శ్రీరాములు (రాజకీయవేత్త), పింగిళి రాజన్ (డీఆర్‌డీవో శాస్త్రవేత్త), రమేష్ (ఇస్రో శాస్త్రవేత్త), రామచంద్రమౌళి (విశ్వకవి), ఎల్లయ్య (రిటైర్డ్ ఆర్జేడీ, సాంకేతిక విద్యాశాఖ) నాగేశ్వర్ రావు (రిటైర్డ్ జాయింట్ సెక్రెటరీ, సాంకేతిక విద్యాశాఖ) తదితర అన్ని రంగాలలో అత్యున్నత స్థాయి అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఇంజనీర్లు హాజరుకానున్నారు. అధ్యక్షులు ఈ.వి. శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ "ఈ కళాశాలలో చదవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఇక్కడి పూర్వ విద్యార్థులందరూ దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉంది. కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం. రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు," అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ, "సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ కళాశాలకు ప్రిన్సిపల్‌గా ఉండటం గర్వకారణం. మేధావుల నిలయంగా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం కన్నులపండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం," అని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్ మాట్లాడుతూ "ఈ ప్లాటినం జూబ్లీ వేడుకలను చరిత్రాత్మకంగా నిలిపేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఆత్మీయ వాతావరణంలో సమ్మేళనం నిర్వహించడం మా లక్ష్యం. ప్రతి పూర్వ విద్యార్థి తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం," అని అన్నారు.

ఘంటారావమ్
దినపత్రిక
అన్యాయంపై అక్షర సమరం

జనరల్
General
శనివారం
28 మార్చి, 2026
www.gantaravam.com
3

అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్

పర్వతగిరి, ఘంటారావమ్:

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని మోత్యా తండా గ్రామంలో 5 లక్షల తో సిసి రోడ్లు,పలు అభివృద్ధి పనులను సర్పంచ్ నరేష్‌తో కలిసి ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్. ఈ సందర్భంగామాట్లాడుతూ మోత్యా తండాలో ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గత ప్రభుత్వం వారి సొంత లాభాల కోసం తప్ప మారుమూల తండాల గాని, దళితుల వాడలను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు దళారీ వ్యవస్థ లేకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మేగావత్ రవి, రావూరు గ్రామపార్టీ అధ్యక్షుడు ఆబర్ల రవి, మాజీ సర్పంచులు ఎమ్ లా నాయక్, నోముల రమేష్, పర్వతగిరి టౌన్ అధ్యక్షులు రాంచందర్, నరెడ్ల సంతోష్, రావూరు ఉపసర్పంచ్ కొమ్ము రమేష్, దాసురు నాయక్, తదితర కాంగ్రెస్ పార్టీ పెద్దలు, తండా పెద్ద మనుషులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడ్లబండిపై సీతారాముల ఊరేగింపు

మురిసిపోయిన గ్రామస్తులు

దుగ్గొండి, ఘంటారావమ్ :

సీతారాముల కళ్యాణం అనంతరం సీతారాములను ఊరేగించడానికి ఆయా రకాల వాహనాలపై ఊరేగించడం చూస్తుంటాం. కానీ ఓల్డ్ ఈస్ గోల్డ్ అన్న చందంగా అలనాటి పాత రోజులను, తెలుగు సంప్రదాయాలను శనివారం రాత్రి మండలంలోని మందపల్లిలో గల రామాలయం గుడి వారు గుర్తు చేశారు. ఆరు జతల జోడెడ్లతో తీర్చిదిద్దిన రథంలో సీతారాముల కళ్యాణం అనంతరం సీతారాముల విగ్రహాలను, లక్ష్మణుడు హనుమంతుని విగ్రహాలను ఉంచి ఎంతో సంప్రదాయ బద్ధంగా, వైభవోపేతంగా గ్రామ కూడల్లలో ఎడ్ల బండి రథాన్ని ఊరేగించారు. గ్రామ ప్రజలు అలంకరించిన జోడెడ్ల రతాన్ని కన్నులారా తిలకించి, భక్తిశ్రద్ధలతో రథం ముందు జలాభిషేకం చేసి టెంకాయలు కొట్టి, శ్రీరాముని పులిహోర ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పూజారి మారేడుకొండ రాజేశ్వరాచార్యులు, గ్రామ పెద్దలు వీరంటీ జగదీశ్వర్, వీరంటి రమేష్, బాగాయితి చంద్రయ్య, మార్త స్వామి, అంబరగొండ సంజీవరావ్, వార్డ్ మెంబర్ వరికల మౌనిక కమలాకర్, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

అధికారులతో సమీక్షలో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశం

హనుమకొండ కలెక్టరేట్, ఘంటారావమ్ :

జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియ, భూభారతి, మీ సేవా దరఖాస్తుల పురోగతిపై ఆర్డీవోలు, తహసీల్దార్లు ఇతర అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన వివిధ ప్రాజెక్టుల కోసం ఇప్పటి వరకు చేపట్టిన భూసేకరణ, ఇంకా చేపట్టాల్సిన భూసేకరణ, పరిహారం చెల్లింపు, భూభారతి దరఖాస్తుల పరిష్కారం, మీ సేవా పెండింగ్ దరఖాస్తుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, వచ్చే శనివారం నాటికి పురోగతి వివరాలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సాగునీటి కాల్వల కోసం అవసరమైన భూసేకరణలో భాగంగా పెగ్ మార్కింగ్ పనులను సోమవారం నుంచి ప్రారంభించాలని సూచించారు. నగర పరిధిలో మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) ఏర్పాటు కోసం అవసరమైన భూములను గుర్తించి సేకరించాలని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన ప్రాంతాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తి వివరాలతో నివేదికను వచ్చే శనివారం నాటికి సమర్పించాలని ఆదేశించారు. గతంలో ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలను భూభారతిలో నమోదు చేయాలని సూచించారు. ఆర్వోఆర్ మరియు సీనియర్ సిటిజన్ కేసులను ప్రతి వారం పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హనుమకొండ, పరకాల ఆర్డీవోలకు ఆదేశించారు. భూభారతి, సాదా బైనామా ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని పేర్కొన్నారు. మీ సేవ ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.రవి, డీఆర్వో సత్యపాల్‌రెడ్డి, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, భూముల కొలతల శాఖ ఏడీ జాదవ్ సూర్ సింగ్, సాగునీటిపారుదల శాఖ ఎస్ఈ సీతారామ్, ఈఈ మంగీలాల్, డీఈ చైతన్య, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్‌సింగ్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

బడా బకాయిదారులకు రెడ్ నోటీసులు

వరంగల్ కార్పొరేషన్, ఘంటారావమ్ :

హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ క్షేత్ర స్థాయిలో పన్ను వసూళ్లు తీరును పరిశీలన చేసి బడా బకాయిదారులకు తక్షణమే రెడ్ నోటీసులు అందజేసి పన్ను వసూళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ నగర పరిధి లోని 6, 7, 8 డివిజన్ లలో పన్ను వసూళ్ల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి నిర్దిష్ట లక్ష్యాన్ని చేరుకోవడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తిపన్ను వడ్డీ మాఫీ లేదని స్పష్టం చేస్తూ.. నగర ప్రజలు ఈ నెల 31వ తేదీలోపు పన్నులు చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్నందున పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఇంటి నుండి వసూలు చేపట్టాలని, ముఖ్యం గా 400 మంది బడా బకాయి దారులకు రెడ్ నోటీసులు అందజేసి వెంటనే వారి నుండి పన్నులు వసూళ్లు చేపట్టేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కమిషనర్ చంద్రశేఖర్, ఈ ఈ మహేందర్ రెవెన్యూ అధికారి బాకం సంతోష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్ క్రాంతి, బిల్ కలెక్టర్లు శివ సాయి, అజయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల ఆస్తి పన్నులపై దృష్టి సారించాలి

వరంగల్ కార్పొరేషన్, ఘంటారావమ్:

ప్రభుత్వ కార్యాలయాల ఆస్తి పన్ను చెల్లింపులపై దృష్టి సారించి వసూళ్లు చేపట్టాలని వరంగల్ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శనివారం కాశీబుగ్గ సర్కిల్ పరిధిలో పన్ను వసూళ్లను పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆస్తుల పన్ను చెల్లింపుల్లో పెద్ద మొత్తంలో బకాయిలపై దృష్టి సారించాలన్నారు. బకాయి పడిన రైల్వే, పోస్టాఫీ సులు, కేఎంసి తదితర ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, రెవెన్యుఅధికారులు రావుల ఆనంద్, శ్రీనివాస్, ఆర్ ఐ సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ పోలీస్ రేంజ్ ఆఫీసు నూతన భవనం ప్రారంభం

వరంగల్ కమిషనరేట్, ఘంటారావమ్ :

నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ పోలీస్ రేంజ్ పరిపాలన కార్యాలయ భవనాన్ని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ రోడ్లో ఏర్పాటు చేసిన నూతన వరంగల్ పోలీస్ రెంజ్ కార్యాలయంలో వరంగల్ రేంజ్ పోలీస్ అధికారులకు సంబందించిన శాఖ పరమైన పరిపాలన కార్యకలాపాలు ఈ భవనం నుండి కొనసాగనున్నాయి. ఈ నూతన కార్యాలయంను ప్రారంభించిన సీపీ కార్యాలయంలో సదుపాయాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. పోలీస్ అధికారుల శాఖా పరమైన సమస్యలపై రేంజ్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, పరిపాలన పనితీరులో పారదర్శకంగా, బాధ్యతాయుతమైన పని తీరు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు దార కవిత, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు సురేష్ కుమార్, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, రేంజ్ కార్యాలయం సూపరింటెండెంట్ యుగేందర్, ఏసీపీలు సత్యనారాయణ, నర్సింహా రావు, సురేంద్రతో పాటు ఆర్.ఐలు, ఇన్స్ పెక్టర్లు ఇతర రేంజ్ కార్యాలయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘంటారావం
దినపత్రిక
ఆగాయంపై అక్షర సమరం

జనరల్
General
శనివారం
28 మార్చి, 2026
www.gantaravam.com

గవ్వలేస్తారా? అంజనమేస్తారా?

మొదటి పేజీ తరువాయి

లంకాధిపతి రావణాసురుడు అపహరించడం వల్ల రామరావణ యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. అందుకు దారితీసిన పరిణామాలన్నీ విదితమే. అయితే, ఈ యుద్ధంలో ఇరుపక్షాలకు వారికే నష్టం జరిగింది. ఇతర ప్రజానీకానికి ఎలాంటి హానీ జరగలేదనేది రామాయణ కథ చెబుతోంది. ఇకపోతే.. కురుక్షేత్ర పోరు వెనక సహోదరుల మధ్య సాగినట్లు స్పష్టమవుతోంది. అన్నదమ్ముల మధ్య తలెత్తిన ఆస్తి, రాజ్య తగాదాలే యుద్ధానికి కారణబూతమైన విషయం మహాభారతం వివరిస్తున్నది. ఈ యుద్ధంలో కూడా ఇరు పక్షాలకు, సైనికుల ప్రాణాలకే నష్టం జరిగిందనేది స్పష్టం. కానీ కలియుగంలో జరుగుతున్న యుద్ధాలు కేవలం ఆదిపత్యం కోసం జరుగుతున్నవని అర్థమవుతోంది. వ్యక్తిగతమైన కక్షలు లేకపోయినా.. తమ పలుకుబడిని పెంచుకోవాలనే ఉద్దేశంతో కుతిల నీతితో యుద్ధాలకు దారితీయడం ఇరు పక్షాలకే కాకుండా.. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్నాయనేది స్పష్టమవుతోంది. మహామహా పండితులు.. ఈ ఉపద్రవాలను ఆపలేరా?

రాజ్యాల స్థితిగతులు, మానవ జీవన విధానాలను అంచనా వేయడంలో మన శాస్త్రాలు ముందు వరుసలో నిలుస్తాయనేది జగమెరిగిన సత్యం. ఇందులో భారతీయ వేదాలు, జాతక శాస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ఈ పురాణ శాస్త్రాలను అవపోసన

పట్టిన మహామహా పండితులు నిత్యం ప్రజల జీవన స్థితిగతులపై ప్రవచనాలు చేస్తూనే ఉంటారు. పంచాంగం చూసి.. ఒక వ్యక్తి జీవితంలో ఎదురయ్యే అనుకూల, ప్రతికూల పరిణామాలను వివిధ రూపాల ద్వారా విశ్లేషించి చెప్పడంలో ఎంతోమంది నిష్ణాతులు నిత్యం తమ ప్రవచనాలను వల్లెవేస్తూనే ఉన్నారు. ఇందులో ముఖ్యంగా గవ్వలు వేయడం, అంజనాలు వేయడం ద్వారా వ్యక్తుల జాతక చక్రాలను ఆవిష్కరించే వారు మనందరికీ తెలిసిందే.

మరి వీరంతా నేటి యుద్ధాలను, వాటి పరిణామాలను ముందే విశ్లేషించడంలో మాత్రం వెనుకడుగు వేస్తున్నారు. అందుకు గల కారణాలేమిటనేది వారికి తప్ప ఎవరికీ అర్థం కాని పరిస్థితి. కలియుగంలో పరిస్థితులను మొత్తం బ్రహ్మంగారి కాలజ్ఞానంలో ఏనాడో చెప్పారని చెబుతున్న పండితులు.. ఈనాటి ఉపద్రవాలను మాత్రం ముందే హెచ్చరించలేకపోవడం శాస్త్రాలపై అనుమానాలకు తావిస్తున్నాయి. ఒకరి అపజయం వెనక ఫలానా గ్రహాలు వక్రచూపు చూస్తున్నాయని చెప్పగలిగే పండితులు.. వాటికి దోషనివారణలు ఉపదేశించగల పరిజ్ఞానం.. ఈ యుద్ధాల వెనక ఏ గ్రహాల గ్రహపాటు ఉందో ఊహించలేకపోతున్నారా? లేదంటే ఇలాంటి వివరాలు జాతక శాస్త్రాలకు అంతుచిక్కడం లేదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధానికి కారకులుగా మారిన వారి వెనక ఎలాంటి గ్రహాలు ఉన్నాయో? యుద్ధం ఎదుర్కొంటున్న వారి వెనుక గ్రహ ప్రభావం ఏమిటో పండితులకు గోచరించడం లేదా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కేవలం పండితులే కాదు, సాక్షాత్తూ ఆ భగవంతుడే తమలో ఇమిడి ఉన్నాడని చెప్పుకునే శివసత్తులైనా ఈ యుద్ధాలను ఆపేందుకు ఆ భగవంతుడిని ఒప్పించి, మెప్పించి.. సమాజ హితవును కాంక్షించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. అలాగే పండితులు, తమ ప్రవచనాల్లో ప్రపంచ శాంతిని కోరుకునే విధంగా ప్రజలను, ప్రభువులను అప్రమత్తం చేయాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. గవ్వలే వేస్తారో.. అంజనమే వేస్తారో.. యాగాలే చేస్తారో.. భవిష్యత్లో ఎలాంటి యుద్ధాలు జరగకుండా ఉండేలా.. శాస్త్రాలను తిరగేసి మానవాళి ప్రయోజనం కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్వో ప్లాంట్ ప్రారంభం

సుబేదారి, ఘంటారావమ్ :

హనుమకొండ మండలంలోని జులైవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం యూత్ ఫర్ సేవా అమెరికన్ టెలిఫోన్ అండ్ టెలిగ్రాఫిక్ కార్పొరేట్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను, ఆర్వో నీటి ప్లాంటును శనివారం ఏ.టి.టి కార్పోరేట్ సంస్థ హెడ్ రాఘవ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొడారి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏ.టి.టి సంస్థ హెడ్ రాఘవ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించేందుకు కంప్యూటర్ ల్యాబ్ ఎంతో దోహదపడుతుందన్నారు. అలాగే స్వచ్ఛమైన తాగునీరు పేద విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఆయన క్రీడా సామాగ్రి మరియు పాఠశాల బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యా

యులు కొడాలి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతి కోసం ముందుకు వచ్చిన ఏ.టి.టి సంస్థకు, యూత్ ఫర్ సేవా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏటి అండ్ టి సంస్థ ప్రతినిధు లతో పాటు యూత్ ఫర్ సేవా సలహాదారులు ప్రొఫెసర్ మల్లి కార్జున్ రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ రమ, యూత్ ఫర్ సేవా హనుమకొండ ప్రతినిధి రాజ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడల పట్ల గొప్ప స్ఫూర్తి కలిగిన వ్యక్తి

ఎమ్మెల్యే నాగరాజు

సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఘంటారావమ్ :

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నేషనల్స్‌లో హాకీ ఆడారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని, ప్రజాప్రతినిధులు కూడా క్రీడల్లో పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అలాగే, గ్రామీణ స్థాయి నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన వసతులు, శిక్షణ అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

ఆరోగ్య సంరక్షణకు ఆహార నియమాలు పాటించాలి

డాక్టర్ హైదర్

సుబేదారి, ఘంటారావమ్ :

నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ కొరకు ఆహార నియమాలు పాటించాలని డాక్టర్. హైదర్ అన్నారు. న్యూశాయంపేట జాగీర్ పొచంపల్లి పరిధిలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, వరంగల్ వెస్ట్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధిక ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 5వ రోజులో భాగంగా ఆరోగ్య

శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హైదర్, హెల్త్ సూపర్ వైజర్ మరియా థామస్, శ్రీదేవి, వైద్య సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి పరిస్థితుల్లో ఆహార నియమాలు పాటించాలని, ఆరోగ్యమే అసలైన సంపదని, కావున యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. మితాహారం, వ్యాయామంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు.

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీ. పి.ఎస్ హెచ్.ఎమ్ జి ఉప్పలయ్య, సోని, త్రివేణి, శ్వేత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1 నుంచి పాన్ కార్డ్ కొత్త నిబంధనలు

మొదటి పేజీ తరువాయి

అవకాశం ఉంది. అయితే ఏప్రిల్ 1కు ముందు అప్లై చేస్తే కొన్ని ప్రత్యేక ప్రయోజనాలు లభించనున్నాయి. ప్రస్తుతం ఆధార్ కార్డ్‌తో లింక్ చేసి, ఒక్క ఓటిపి ద్వారా సులభంగా మరియు వేగంగా పాన్ కార్డ్ పొందే అవకాశం ఉంది. అదనపు పత్రాలు అవసరం లేకుండా, ఫీజు కూడా లేకుండా ఉచితంగా పాన్ కార్డ్ పొందవచ్చు.

ప్రస్తుతం విద్యార్థులు, ఉద్యోగాలకు సిద్ధమవుతున్న యువత మరియు కొత్తగా 18 ఏళ్లు నిండిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఉద్యోగాలు, విద్యా సంబంధిత పనుల కోసం పాన్ కార్డ్ తప్పనిసరి కావడంతో ముందుగానే దరఖాస్తు చేసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

అందువల్ల, ఆలస్యం చేయకుండా మొబైల్ ఫోన్ ద్వారానే వెంటనే పాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకుని ఈ సౌకర్యాలను పొందాలని అధికారులు సూచిస్తున్నారు.

వినియోగదారులకు తగ్గింది ఏమీ లేదు

- **బికెఎంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**

హైదరాబాద్, ఘంటారావమ్ :

పెట్రోలు, డీజిల్ పై కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గింపు పై చేసిన ప్రకటనలతో చమురు కంపెనీలకే తప్ప వినియోగదారులకు ఏమి ప్రయోజనం చేకూరలేదని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. శుక్రవారం నాడు కేంద్ర ప్రభుత్వం లీటర్ పెట్రోల్ పై సుంకాన్ని రూ. 13 నుంచి రూ.3 కు అంటే పది రూపాయలు తగ్గించి, లీటర్ డీజిల్ పై రూ.10 సుంకాన్ని రద్దుచేసి ఈ తగ్గింపు తక్షణమే అమలులోకి వస్తుందని ఆర్భాటంగా ప్రకటిం చడంతో ఇది వాహనదారులకు లాభం చేకూరుతుందని భావిస్తే నిరాశే ఎదురైందన్నారు. ప్రభుత్వం తగ్గించింది వాస్తవానికి ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం మాత్రమేనన్నారు. కేవలం చమురు కంపెనీలకు లబ్ధి చేకూర్చడం కోసమే ప్రభుత్వం సుంకాలను తగ్గించిందని, దీనితో ప్రజలకు ఎలాంటి ఉపశమనం లభించలేదన్నారు. రష్యా నుండి తక్కువ ధరకు ముడి చమురు కొనుగోలు చేసిన వినియోగదారులకు ఎలాంటి ఉపశమనం కలుగలేదన్నారు. .గత ఎడాది ఏప్రిల్ లో లీటర్ పెట్రోల్ పై రూ. 13 , డీజిల్ పై రూ. 3చొప్పున ఎక్సైజ్ సుంకం విధించి ప్రజలపై పెను భారాన్ని మోపడం జరిగిందన్నారు. ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా వార్‌తో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారన్నారు. వంట గ్యాసు ధరలు పెరిగి, కొరత ఏర్పడి ప్రజలు బాధలు పడుతున్నారన్నారు. మోడీ పాలనలో పెట్రోల్, డీజిల్ పై ఇరవై ఒక్కసార్లు ఎక్సైజ్ సుంకాన్ని సవరించడం, అందులో 12 సార్లు భారీగా పెంచడం మహా దారుణంగా ఉందన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో అంతర్జాతీయంగా ఒక బ్యారెల్ పెట్రోల్ ధర వంద రూపాయలు ఉంటే ఆనాటి ప్రభుత్వం రూ.60కే లీటర్ పెట్రోల్ అందించిందన్నారు. కానీ ఈనాటి ప్రభుత్వం అంతర్జాతీయంగా ధరలు తగ్గిన రోజుల్లో కూడా ఇక్కడ తగ్గించకుండా అడ్డగోలుగా భారీ సుంకాలు పెంచి సామాన్య ప్రజలపై లక్షలాది కోట్ల రూపాయల బారాలను మోపడం జరిగిందన్నారు. ఈ విధానాలతో కార్పొరేట్ శక్తులకే లాభం జరిగిందని ప్రజలు తీవ్రంగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, చమురు కంపెనీలకు దోచిపెట్టే విధానాలను మానుకొని సామాన్య ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పాలన సాగించాలని వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

దళిత హక్కుల పోరాట సమితి మహాసభల

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- **ఏప్రిల్ 17న భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి**
- **షేక్ బాష్ మియా, సీపీఐ జిల్లా కార్యదర్శి**

వరంగల్, ఘంటారావమ్ :

వరంగల్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి 2వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ 17, 18 తేదీలలో అబ్బున్స్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న దళిత హక్కుల పోరాట సమితి 2వ రాష్ట్ర మహాసభలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 500 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అలాగే ఏప్రిల్ 17న నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దండు లక్ష్మణ్ (సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి), సంఘీ ఎలేందర్ (దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి), జన్ను రవి (జిల్లా అధ్యక్షులు), గుండె బద్రి (సీనియర్ నాయకుడు), ఆరే రాజు, మస్కా సుదీర్, తాళ్లపల్లి జాన్ పాల్, రాచర్ల రాజేందర్, జన్ను హరిబాబు, మంద నవీన్, బాణాల మహేశ్, రాజేష్, శ్వేత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏదైనా సాధ్యమే..!

మొదటి పేజీ తరువాయి

కన్వర్షన్ లేకుండా, కుడా అనుమతులు లేకుండా.. సుమారు "30 గుంటల భూమికి ఇంటి నెంబర్"తో రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని వరంగల్ నగరంలో ఉర్సు, జక్కలొద్ది ఏరియాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. సబ్ రిజిస్ట్రార్ తెలిసే చేశాడా.. తెలియక చేశాడా.. ఆయనపై పొలిటికల్ ఒత్తిడి తీసుకొచ్చి చేయించారా అన్నది మాత్రం ఎవరికీ అంతుచిక్కడం లేదని తెలుస్తోంది.

నాలా కన్వర్షన్ లేకుండా, ఎకరాల్లో ఉన్న భూములను ప్లాట్ల రూపంలో మార్చింది ఎవరు.. రిజిస్ట్రేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో సహకరించిన ఘనులు ఎవరు..!? వివరాలు మరో సంచికలో..

మీ ఘంటారావమ్ దినపత్రికలో..

Edited, Printed, Published and Owned by Bollepelly Kishan, Printed at Sathyanarayana Printers, H.No 25-5-474/3, Reddypuram, Sai Krupa Colony, - 506001, Hanumakonda Dist. Telangana State.
Published at H.No. 10-3-488, OPP : RTC Workshop, Karimnagar- 505001, Karimnagar Dist. Telangana State. Editor : Bollepelly Kishan, RNI No : APTEL/2009/28812, Cell: 8978392904, Email: journalistkishan@gmail.com